సాయంత్రం ఆరు గంటలైంది.

త్వరగా ఆఫీస్ పని ముగించుకుని బయట ప్రపంచంలోకి అడుగుపెట్టాను. బస్ స్టాప్‌లో నిలబడి ఉండగానే గుర్తొచ్చింది.. ప్రత్యూష వాళ్ల పేరెంట్స్ ఇంటికి వెళ్లొస్తానని చెప్పిన విషయం!.

నాలుగు... .

ఏమంటాదే శ్రీమతి చేసే పనులన్నీ నేనే చేసుకోవాలి. ఆఖరికి వంటతో సహా! అందులోనూ మర్నాడు ఆదివారమొకటి!

# అడల్ట్స్ ఓన్లీ కథ!

మరింత ఆశ్చర్యంతో హాలంతా వెతికాను. ఎవరో స్నానం చేస్తున్న శబ్దం. మా బెడ్‌రూంకి ఎటాచ్డ్‌గా వున్న బాత్‌రూం నుంచే ఆ చప్పుడు!

ఊపిరి పీల్చుకున్నాను. ప్రత్యూషే అయి వుంటుంది కదాని, బెడ్‌పై వాలి, వీక్లీ త్రిప్పసాగాను.

# మగబుద్ధి

ఎమ్. వి. భువనేశ్వరరావు



మరీ ఇబ్బంది పడేకంటే హోటల్‌కెళ్లి భోంచేస్తాంలే... రకరకాలుగా ఆలోచనలు మెదడులో విహారం చేస్తున్నాయి.

ఏదయినా ఏ బస్సూ దొరకపోయేసరికి ఆటోలో ఇంటికి బయలుదేరాను. పది నిమిషాల్లో ఇల్లు వచ్చేసింది.

ఆశ్చర్యకరంగా... ఇంట్లో లైట్లు వెలుగుతున్నాయి.

తలుపులూ తెరచుకునే వున్నాయి.

ప్రత్యూష వచ్చేసిందా? లేక వెళ్లనే లేదా?

ఆతృతగా ఇంట్లో అడుగుపెట్టాను.

ఎదురుగా ఎవరూ లేరు.

ప్రత్యూషని ఆటపట్టించాలని, తను కట్టుకోడానికి రెడీగా వుంచుకున్న నైటీని, పెటీకోటుని పరుపు కింద దాచేశాను.

టవల్ చుట్టుకుని ఫ్రెష్‌గా వచ్చే తనని అలాగే ముద్దాడి, నా కౌగిట్లో బంధించాలని నా ప్లాను!

షవర్ ఆగిన శబ్దమయింది.

వెనువెంటనే బాత్‌రూం తలుపు తెరచుకుంది.

తలుపు చాటుగా దాక్కుని ఉన్న నేను ఆమెను వెనుకమాటుగా గట్టిగా వాటేసుకున్నాను.

హస్తమసికాంతరం... ఎక్కడో ఏదో తేడాగా అనిపించింది.

అయిదున్నర అడుగుల అందమైన విగ్రహం...

ప్రత్యూషకన్నా బాగా ఎత్తు...

మిలమిల మెరుస్తున్న మేని ఛాయ...

నల్లని పొడవాటి కురులు

టవల్ కట్టుకుని ఉన్న ఆమె... అసంపూర్ణమైన ఆచ్ఛాదనతో... అర్ధనగ్నంగా...

మతి భ్రమించిందా నాకసలేక...

కలయా? వైష్ణవ మాయయా?

ఈ లోకంలోకి వచ్చేను.

ఆమె ప్రత్యూష కానే కాదు!

జరిగినదాంట్లో నా తప్పు ఎంత వుంది? సమాధానం కనుచూపు మేరలో లేదు.

అసంకల్పిత ప్రతీకార చర్య ద్వారా... జారిపోబోయిన టవల్‌ను ఆమె బిగుగా పట్టుకుంది. లేకపోతే రెండు కళ్లు చాలేవి కాదేమో!

''సారీ!'' అనుకోకుండనే నా పెదవులు చెప్పేశాయి. సిగ్గుతో బయటకు నడిచాను.

ఇంతకీ ఆమె ఎవరు?

ఈ మిస్టరీ ఏమిటో నాకసలు అర్థం కావడం లేదు. తర్వాత ఏం జరుగుతుందో ఆసక్తిగా ఎదురు చూడసాగాను.

ఆమె ఎలా తెల్సుకుందో నా పరుపు కింద దాచి ఉంచిన నైటీనే ధరించి, బయటకు వచ్చింది.

నా నోట ఏ మాటా రావడం లేదు. సిగ్గుతో సగం చచ్చినట్టుగా... తల దించుకున్నాను.

''ఇందులో మీ తప్పేమీ లేదు'' మధురమైన కోయిల గొంతులా వినిపించాయి ఆమె మాటలు.

తలెత్తాను.

ఆమె కళ్లలోకి సూటిగా చూడలేకపోతున్నాను.

మళ్లీ ఆమే మాట్లాడసాగింది.

''ప్రత్యూష నా క్లాస్‌మేట్ మరియు క్లోజ్ ఫ్రెండ్. నేననుకోకుండా చుట్టాలింటికి వైజాగ్ వచ్చాను. ఎలాగూ వారం రోజులుంటున్నాను కదాని, ప్రత్యూషని కలుద్దామని వస్తే తెలిసింది- తను వాళ్ల పేరెంట్స్ దగ్గరకి వెళ్లిందని. ఎలాగూ తనూ రేపొచ్చేస్తుంది కదాని ఈ రాత్రికి ఇక్కడే ఉండిపోదామనుకుని హౌస్ ఓనర్ దగ్గర్నుంచి కీస్ తీసుకున్నాను''

నేను కాస్త తేరుకుని- ''మీరెవరో నాకు తెలీదు. ఇంత చొరవగా...'' నసిగాను.

''నా పేరు గాయత్రి. ఇంతకు ముందు నేనిక్కడికి వచ్చి వెంటనే వెళ్లిపోయాను. ఆ పరిచయంతోనే మీ హౌస్ ఓనర్ నాకు తాళాలు ఇచ్చింది. ఇక పోతే- నాకు రెండు సంవత్సరాల క్రితమే పెళ్లయింది. మావారికి ఉద్యోగం.. మేము హైదరాబాదులో ఉంటున్నాము'' గడగడా చెప్పేసింది గాయత్రి.

తలాడించాను.

నాకు ఒకింత ఆశ్చర్యం!

మరో వంక ఆనందం కలుగుతోంది.

ఆమె మాటలు తియ్యని వలపును రేపుతున్నట్టుగా ఉంది. అన్నింటికిమించి ఆమె అందం.

పెళ్లయినా అవనట్టే ఉంది.

అంతటి అందాలరాశిని చేజిక్కించుకున్న అతడు ఎంతటి అదృష్టవంతుడు! ఆమె భర్తపై నాకు విపరీతమైన అసూయ కలగసాగింది.

ఎంత కంట్రోలు చేసుకుందామనుకున్నా... అదుపులో లేని ఆలోచనలు!

మనసులో ఆమెపై విపరీతంగా కోరిక కలుగుతోంది.

అందునా ఆ సౌందర్య లహరి... ఒంటరిగా సరాసరి నా ఇంటికే రావటం... నా స్వంత బెడ్‌రూంలోనే నాకు చేజిక్కడం... పైగా రాత్రికి ఈ ఇంట్లోనే ఉంటాననడం...

తట్టుకోలేకుండా ఉంది నా పరిస్థితి!

నేనామెని వెనక నుంచి బలంగా వాటేసుకున్నా గాని ఏమీ జరగనట్టే ఎంత బాగా మాట్లాడుతోందో!

నిజానికి ప్రత్యూషని అభినందించాలి. పైగా కృతజ్ఞతలూ చెప్పుకోవాలి, ఇంత చక్కటి ఫ్రెండ్‌ని కలిగి ఉన్నందుకు.

ప్రత్యూష ఈరోజే పుట్టింటికి వెళ్లడమేమిటి?

ఆమెకున్న ఇంతటి అందాల స్నేహితురాలు ఈరోజే ఇంట్లోకి డైరెక్ట్‌గా విచ్చేయడమేమిటి?

ఎంత తమాయించుకున్నా సరే ఆమెని వాటేసుకున్నప్పుడు తగిలిన షాక్ మళ్లీ మళ్లీ కావాలనిపిస్తోంది.

''మీకభ్యంతరం లేకపోతే నన్ను వంట చేయమంటారా? నేను వెజిటేరియన్ బాగా చేస్తాను'' మళ్లీ కోయిల పలుకులు సుతిమెత్తని తూటాల్లా శ్రవణభేరిని తాకాయి.

నిజానికి ఆమె ఎలా చెబితే... అదే చేస్తాను. వెంట్రుకవాసి తేడా లేకుండా. అప్పటి నా పరిస్థితి అలా ఉంది.

సరేనని తలాడించి, స్నానానికని బాత్రూంలో దూరాను.

★★★



## ఐయామ్ వెరీ హ్యాపీ!

ఈమధ్య మీ క్రేజ్ కాస్త తగ్గింది కదా అని శిల్పాశెట్టితో అంటే- దాన్ని క్రేజ్ తగ్గడం అనరు, ఏ కెరీర్‌లో అయినా కాస్త అప్స్ అండ్ డౌన్స్ వుంటాయి, ఇదీ అంతే. నాకిప్పుడు మంచి సినిమాలు కొన్ని వున్నాయి. ఐయామ్ వెరీ హ్యాపీ- అంటుంది శిల్పా శెట్టి. శిల్పాశెట్టి తన చెల్లెలు షమితా శెట్టితో కలిసి త్వరలోనే ఓ సినిమాలో నటిస్తానంటోంది. ఆ సినిమా వివరాలు ఇప్పుడే చెప్పననీ, త్వరలోనే తెలుస్తుందనీ ఊరిస్తోంది.

రాత్రి తొమ్మిదిన్నర అయ్యింది.

గాయత్రి వండి వడ్డించిన భోజనం తినటం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఆప్యాయతగా ప్రతి ఒక్క దాని జవాబుని కోరి వస్తూ, ఎదురుగా కూర్చొని, భార్యామణి లాగ ప్రేమగా అంతా చేస్తుంటే థ్రిల్ కాక మరేమిటి!

పెళ్లయిన కొత్త రోజుల్లో శోభనం నాటి సర్దుబాటు, ఈ రాత్రి మళ్లీ మళ్లీ జ్ఞాపకాలలోకి తీసుకువస్తోంది.

గాయత్రి వంటింట్లో ఏదో సర్దు తోంది.

నేను ముసుగు కప్పుకొస్తున్నట్టుగా నటిస్తూ, ఆమెకేమీ చెప్పకుండా మంచం మీద వాలిపోయాను, తనంతట తాను గాయత్రి ఎక్కడ పడుకుంటుందో గమనిద్దామని!

మరికొద్ది సేపట్లోనే తను తిన్నగా నా హాల్లోకే అడుగుపెట్టింది.

బెడ్‌రూం తలుపు గడియపెట్టి మరీ ధైర్యంగా వచ్చి మంచంపై నా ప్రక్కనే వచ్చి పడుకుంది.

నా నరనరాలు జివ్వుమన్నాయి.

ఒకింత భయంగా అనిపించింది.

గుండె కొట్టుకునే వేగం మరింత పెరిగింది.

ఆమె ఉద్దేశం ఏమిటో కొంచెం కొంచెం అర్థమవుతోంది.

ఇంతకు మించిన అవకాశం కలలో కూడా రాదనిపిస్తోంది.

ఆమె నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటున్నట్టుగా ఉంది.

మరికొన్ని క్షణాలు భయంగా, భారంగా దొర్లాయి.

నెమ్మది నెమ్మదిగా కళ్లు విప్పి ఆమె వైపు చూశాను.


ఆమె ధరించిన నైటీ హుక్స్ ఊడిపోయి ఉన్నాయి.

గౌను కింది భాగం... బలమైన ఊరువులు ప్రారంభమయ్యే స్థానం వరకూ వెనక్కి జరిగి బెడ్ లైట్ కాంతిలో అవి పాలరాతి స్తంభాల్లా మెరుస్తున్నాయి.

మనసు అదుపు తప్పుతోంది.

ముందస్తుగా నా కాలును ఆమెపై వేసి చూశాను. తర్వాత హుక్స్ ఊడిన చోట చేయితో తడిమాను.

ఆమె నుంచి ఎలాంటి ప్రతిస్పందనా లేదు. నిద్రమత్తులో నుంచి లేస్తుందేమోనని అనుమానమొచ్చింది.




కాలు వెనక్కి తీసేశాను.

అయినా కళ్లు అదే పనిగా ఆశపడసాగాయి.

నిజంగానే ఆమె నిద్రలో ఉందా? సందేహంతో మళ్లీ పరీక్షగా చూశాను.

నో డౌట్ నిద్రాదేవత ఆమెను ఆవహించే ఉంది.

నాలో కోరిక మరింతగా ప్రకోపిస్తోంది. ఆలోచనలో పడ్డాను.

నన్ను సంభ్రమంలో ముంచెత్తుతూ సడన్‌గా ఆమె లేచి నా చెక్కిలిపై ముద్దు పెట్టుకుంది.

ఇక...

నా ఆనందానికి అవధులే లేవు.

నేను నిజంగా అంతటి అదృష్టవంతుడ్నా...

ఒళ్లంతా గిల్లుకున్నాను.

కల కాదు, నిజమే!

మరిక వెనకడుగు వేయదల్చుకోలేదు.

ఆమెను ఆక్రమించుకోవాలని... ఒక్క ఉదుటున పైకి లేచాను.

ఎదురుగా...

ప్రత్యూష నేను కలిసి తీసుకున్న పెళ్లినాటి ఫొటో...

ప్రత్యూష ఆనందంగా, నన్నే సర్వస్వంగా భావించి, నాపై వాలిపోయి నిండు ప్రేమతో నవ్వుతూ తీసుకున్న ఫొటో...

వెంటనే గుర్తొచ్చింది.

'పరీక్ష!!!'

కాళ్లు సన్నగా వణికాయి.

వెన్నులో చలి పుట్టింది.

అప్పుడప్పుడు రాత్రివేళ ఆ సమయంలో నన్ను ఆటపట్టించాలని ప్రత్యూష అంటుండేది- ''మీకొక పరీక్ష పెడతాను. అది ఎప్పుడు, ఎవరితో అనేవి నేను చెప్పను. ఆ పరీక్షలో మీరు నెగ్గితేనే మీ మనసులో నాకే స్థానముందనీ, మరెవరికీ చోటు లేదనీ నమ్ముతాను..''

లీలగా గుర్తుకు వస్తున్నాయి ప్రత్యూష మాటలు.


అంటే ప్రత్యూష తన స్నేహితురాలితో ఆడిస్తున్న నాటకమా ఇది?

ఒళ్లంతా ముచ్చెమటలు పట్టేశాయి.

స్త్రీ వ్యామోహం అనే బలహీనతకి నేనూ అతీతుడ్ని కాదనీ, అందరు మగాళ్లలాంటి వాడినే నేను కూడా అని ప్రత్యూషకు తెలిసిపోతే- జీవితాంతం ఆమె ముందు నేను దోషిగా

## సినిమాలు మానేయను

**సాధారణంగా పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలు మానేసే (ఎట్‌లీస్ట్ కొంత కాలమైనా) హీరోయిన్‌లని మనం చూస్తుంటాం. కానీ కరిష్మా కపూర్ అలా కాదు. త్వరలోనే కరిష్మా బచ్చన్‌గా మారబోతున్న ఆమె పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ అవుతానంటోంది. అమితాబ్ కుమారుడు అభిషేక్‌తో కరిష్మా పెళ్లి త్వరలోనే జరగనుంది.**



నిలబడాల్సిందే!

ఆ మచ్చ ఎన్నటికీ చెరిగిపోద

''నో'' వెంటనే అరిచి... మ ంం మీది నుంచి క్రిందికి ఉరికాను.

ఈసారి ఆమె నిజంగానే ఆశ్చ ర్యపోయింది.

''ఏమండీ ఏమయింది? ' బెరుకుగా, భయంగా నా వైపే చూస్తూ... లిక్కిపడి ఆమె అడుగుతోంది.

''నీవెవరు? నిజం చెప్పు'' గ ంచాను.

''నిజం చెప్పమంటారా? చెప్తాను. నాకు పెళ్లయి రెండేళ్లయినా ఇంతవ కూ సంతానం లేదు. డాక్టర్లచే పరీక్షలు చేయిస్తే, ావారిలో ఏదో లోపం వుందనీ, సంతానం కలిగే వకాశాలు బాగా తక్కువనీ టెస్టు ట్యూబ్ ద్వార పిల్లల్ని కనమనీ దానికి రెండు లక్షలు ఖర్చవుత ందనీ చెప్పారు. నిజానికి ప్రత్యూషని కలిసి, వెళ్లిపోదామనే వచ్చాను. అదృష్టం కొద్దీ ఆమె దు కదాని, మీ సాయంతో బిడ్డను కలిగే అవకాశం చ్చిందనీ ఆశప డ్డాను. అంతే తప్ప ఇంతకు మి చి వేరే ఉద్దేశం లేదు'' వెక్కి-వెక్కి ఏడ్చింది.

''నువ్వు చెప్పింది నిజమే కా చ్చు. మనోవైక ల్యంతో తాత్కాలికంగా నీ అందా కి లోబడి అలా ప్రవర్తించాను. కానీ నువ్వనుక ్నట్టుగా నిన్ను అనుభవించేంతటి వాడ్ని మాత్ర కాదు. నన్ను క్షమించు. నేను నీకే సహాయం చే లేను'' సూటి గానే చెప్పాను.

ఆమె నా కాళ్లపై పడి ప్రాధేయ డింది.

''తప్పుదారిలో ఏనాడూ న వని నేను బిడ్డ కోసం అంత డబ్బును ఖర్చుపెట్టే ్తోమత లేక టెస్ట్ ట్యూబ్‌లో ఎవరి వీర్యంతోనో డ్డను కన్నాననే ఫీలింగ్ నా భర్తలో కలిగితే మా స ంసారిక బంధం విచ్ఛిన్నమవుతుందేమోననే భయ ంతో మిమ్మల్ని ఆశ్రయించాను. దయచేసి మీర కాదనకండి. నన్ను గొడ్రాలిగా, నా భర్తను స ంతానహీనుడిగా చేయకండి. ఒక్కసారికి నా కోరిక ీర్చండి''

నేను మామూలు స్థితికి వచ్చా ు.

ఆ వ్యామోహంలో నుంచి బ టకు వచ్చాక, నాకు అర్థమైంది, నేనెంతటి తప్పు ేశానో.

ఆమె తప్పు చేయటానికి ఓ రణముంది... అది ఆమె స్వార్థం.

వారి భార్యాభర్తల బంధం ట్టి పడాలని, పిల్లల్ని పొందాలనీ!

కానీ నాకు తప్పుచేసే అవసర ం లేదు. అంద మైన భార్య ఉండీ, కేవలం వ్యామో హంతోనే తప్పు చేయటానికి సిద్ధపడ్డాను. అలా టి తప్పుచేసి ప్రత్యూషతో మునుపటిలాగా సం తోషంగా ఉండ గలనా?

గట్టిగా చెప్పాను-

''సారీ... సారీ... సారీ! మీ ు దయచేసి నన్ను దలివెళ్లండి. నన్ను ఇబ్బందుల్లో నెట్టకండి. తప్పు ానే ఫీలింగ్‌తో చిత్రవధ అయ్యే మన సుతో నేను బ్రతికే స్థితికి నన్ను దిగజార్చకండి. గాయ ్రి... నన్ను మీ అన్నగా భావించండి'' బ్రతి మిలా ను.

ఆ కన్నీళ్లు... గట్టు తెగిన సరస్సుగా అయ ాయి.

• గా య్రి, నేనూ...

ఉ ్కంఠభరితమైన క్షణాలు.

ఎ ో తలుపు తట్టిన శబ్దం.

త ుపు తీశాను.

చ ట్లు మారుమోగుతున్నాయి.

ఎ రుగా ప్రత్యూష!

న మ్మలేకపోతున్నాను. ఆశ్చర్యంగా ఉంది.

ఇ క రాత్రిపూట ఒంటరిగా ప్రత్యూష ఎలా ప్రత్య క్షమైంది?

ఆ ంకి



తెలిసే ఇదంతా జరిగిందా?

సిగ్గుతో తల దించుకున్నాను.

''నేనే నేరం చేయలేదు. ప్రత్యూష... నన్ను క్షమించు'' కాళ్లమీద పడబోయాను.

ప్రత్యూష నన్ను వారిస్తూ ''మీరే తప్పు చేయ రండి. నాకు తెలుసు. ఈ గెలుపు నాదే'' ఈసారి ఆశ్చర్యపోవటం నా వంతయింది.

గాయత్రి కళ్లల్లో నీళ్లు మాయమై పెదాలపై చిరునవ్వులు విరిశాయి. వారిద్దరి మధ్య నవ్వుల పువ్వులే రాజ్యమేలుతున్నాయి.

''ప్రత్యూష... నువ్వెప్పుడు మా ఇంటికి వస్తావే. మా శ్రీవారి బుద్ధేమిటో పరీక్ష చేయటానికి'' ముసిముసిగా నవ్వుతూ అడుగుతోంది గాయత్రి, నన్ను మరింత ఫూల్‌ని చేస్తూ.

ఇప్పటి వరకూ జరిగిందేమిటో నాకర్థమైంది.

నేను తొందరపడి ఏ తప్పయినా చేసి ఉంటే జీవితంలో ప్రత్యూష ముందు నిలబడే ధైర్యం వుండేది కాదు.

ఆఖరి నిమిషంలో ఆశ్చర్యకరంగా ఎంతటి ప్రమాదం నుంచి తప్పించుకున్నాను! వేడిగా నిట్టూర్చాను.

లేకపోతే...

## సుస్మిత కొత్త ఫ్రెండ్!

**సంజయ్ నారంగ్‌తో దోస్తీకి సుస్మిత గుడ్‌బై చెప్పేస్తూ అతనిచ్చిన ఉంగరాన్ని కూడా తిరిగిచ్చేసిందిట. ఆ తర్వాత ఆమె చేతివేలికి మళ్లీ అందరికీ కొట్టొచ్చేలా కని పించే ఉంగరం ఒకటి వచ్చేసరికి సినీజనాల్లో గుసగుసలు మొదలయ్యాయి. ఆ ఉంగరం ఆమె కొత్త ఫ్రెండ్ సబీర్ భాటియా కానుకని చెప్పుకుంటున్నారు. దీన్ని సుస్మిత వెంటనే కొట్టి పారేసింది. సబీర్ నా కొత్త బాయ్ ఫ్రెండే. కానీ ఆ ఉంగరం మాత్రం నాకు నేను కొనుక్కున్న కానుక. ఎవరూ ఇచ్చింది కాదు- అంటూ చెప్పేసరికి, గుమ్మడి కాయల దొంగ అంటే... సామెతని గుర్తుచేసుకుంటున్నారు.**

ప్రత్యూష-గాయత్రి ఆడిన నాటకంలో బలిపశువునయ్యేవాడ్ని.

• ఈ ఒక్క పరీక్షలో ఏమాత్రం మార్కులు తగ్గినా ప్రత్యూష ఎదుట శాశ్వతంగా... అమ్మో... ఊహించుకోడానికే భయమేస్తోంది.

☆